# స్టేట్ ర్యాంకర్ ను అభినందించిన మంత్రి లోకేష్



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 16:** తిరుగుడుమెట్ట గ్రామానికి చెందిన రాపాక సహదేవుడు, వెంకటలక్ష్మిల కుమార్తె రాపాక భావన నిడదవోలు లోని గవర్నమెంట్ ఒమెన్స్ కాలేజ్ లో ఇంటర్ సెకండ్ ఇయర్ సిఈసి గ్రూపులో ఇంటర్ పూర్తి చేయడం జరిగింది. అయితే ఇటీవల విడుదలైన ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షా ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు తెచ్చుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అమరావతిలో భావనను సత్కరించి, అభినందించారు. పై చదువులకు ఉపయోగపడే విధంగా లాప్ టాప్ ను బహుకరించారు. టీడీపీ నాయకులు అన్నమరెడ్డి రమణ, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్థులు తదితరులు భావనను అభినందించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## ఫోన్ కొట్టు - మద్యం పట్టు...

# గ్రామాల్లో మద్యం డోర్ డెలివరీ





- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు
- ప్రాణాలు కోల్పోతున్న అభాగ్యులు
- గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టుషాపులు మద్యం అమ్మకాలు
- సారా స్థావరాల పైనే ఎక్సైజ్ అధికారుల నిఘా
- బార్ ల సౌకర్యాలను తలపిస్తున్న మద్యం దుకాణాలు

**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** మద్యం బెల్ట్ షాపులు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. ఏ కూల్ డ్రింక్ షాప్ చూసిన మద్యం దొరుకుతుంది. ఆ సమయం ఈ సమయం అనే తేడా లేకుండా అన్ని షాపుల వద్ద మందుబాబులు క్యూ కడుతున్నారు. బెల్ట్ షాపులు తెరిస్తే తాట తీస్తామని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించిన విషయం పాఠకులకు విదితమే. ఆ ప్రకటన చేసిన తర్వాత రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామాల వ్యాప్తంగా భారీ ఎత్తున బెల్టు షాపులు వెలిశాయి. వీటికి తోడు అన్ని రకాల మద్యం అందుబాటులో ఉండడంతో వీటిని తాగే మద్యం బాబులు సంఖ్య భారీ ఎత్తున పెరిగింది.

**దుకాణాల వద్ద మందు బాబుల పడిగాపులు....**

రాత్రి పగలు అని తేడా లేకుండా మందు బాబులు బెల్ట్ షాపులు, మద్యం దుకాణాల వద్ద పడిగాపులు కాస్తున్నారు . అయితే మద్యం దుకాణాలు రాత్రి సమయాల్లో మూసేసినా మద్యం మాత్రం 24 గంటలు దొరుకుతుంది. ఒకవేళ మద్యం దుకాణం మూసినా పక్కనే బెల్ట్ షాపులు తెరిచే ఉంటున్నాయి. మద్యం బాబులకు కావలసిన సరుకు అన్నివేళలా దొరుకుతుంది. మద్యం షాపులు వద్ద కాపలా ఉండేవారే అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఇష్టానుసారంగా మద్యం సేవించి ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి గ్రామంలో వారానికి ఒక వ్యక్తి మద్యం తాగి అవయవాలను పోగొట్టుకుని ప్రాణాలు కోల్పోతున్నారు. వీటిని నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని విమర్శలు బహిరంగంగా వినబడుతున్నాయి. ప్రాణాలు కోల్పోతున్న పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఈ శాఖ ప్రభుత్వం దృష్టిలో పనిచేస్తుందని తెలియడం కోసం అక్కడక్కడ దాడులు చేసినట్లు చూపిస్తూ రోజుకు ఒక వ్యక్తిని పట్టుకున్నట్లు అతని వద్దనుండి రెండు, మూడు బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని పత్రికా ప్రకటన విడుదల చేస్తున్నారు. వాస్తవానికి వారు చూపించే నిందితులు బెల్ట్ షాపు నిర్వాహకులు మాత్రం కారని తెలుస్తుంది. కేసులు చూపించుకోవడం కోసమే ఈ విధంగా చేస్తున్నారని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

**గ్రామానికి 5 నుంచి 10 బెల్టు షాపులు......**


గ్రామానికి సుమారు ఐదు నుంచి పది వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. మరి కొన్ని చోట్ల అయితే ఇళ్ళల్లోనే మద్యం నిల్వ ఉంచి మందుబాబులకు అమ్ముతున్నారు. ఇవన్నీ ఎక్సైజ్ శాఖకు బహిరంగంగా తెలిసిన విషయమే. అయితే ఎవరినైనా పట్టుకుంటే రాజకీయ ఒత్తిడి మేరకు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది .వాస్తవానికి ప్రత్తిపాడు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఏ గ్రామంలో ఎక్కడెక్కడ మద్యం అమ్ముతున్నారు బెల్ట్ షాపులు ఎక్కడున్నాయో ఎవరెవరు ఇళ్లల్లో మద్యం అమ్ముతున్నారు అన్న వివరాలు ఆ శాఖకు తెలిసింది. అయినా ఆ శాఖ అధికారులు ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రభుత్వానికి సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నతాధికారులకు పనిచేస్తున్నట్లు చెప్పుకోవడానికి ఒకటో రెండో దాడులు చేసినట్లు చూపించి ఒకరిద్దరి పేర్లు పట్టుకున్నట్లు చూపించుకుంటున్నారు. అయితే ఈ బెల్ట్ షాపుల వల్ల వీటిని నడిపే నిర్వాహకులు భారీ ఎత్తున ఆర్థికంగా బలపడుతున్నారని మాటలు వినబడుతున్నాయి. దీంతో బెల్ట్ షాపులు ఏర్పాటుకు అనేకమంది ముందుకు వస్తున్నారంటే ఆ వ్యాపారం ఎంత లాభసాటిగా ఉందో అర్థం చేసుకోవాలి.

**బార్ ల సౌకర్యాలను తలపిస్తున్న మద్యం దుకాణాలు....**

మద్యం దుకాణం అంటే కేవలం మద్యం కొనుగోలు చేయడం మాత్రమే ఉండేది. కానీ ప్రత్తిపాడు పరిధిలోని కొన్ని మద్యం దుకాణాల్లో బార్ తరహా సేవలను మద్యం షాపులు అందిస్తున్నాయి. వాటర్ బాటిల్, కూల్ డ్రింక్, సోడా తినేందుకు స్టఫ్ మరియు ఇతర ఆహార పదార్థాలను సైతం మద్యం ప్రియులకు అందుబాటులో ఉంచుతూ ఓ వైపు సొమ్ము చేసుకుంటూ నిబంధనలు బేఖాతరు చేస్తున్నాయి కొన్ని మద్యం దుకాణాలు.

**సారా స్థావరాల పైనే ఎక్సైజ్ అధికారుల నిఘా...**

ప్రత్తిపాడు ఎక్సైజ్ స్టేషన్ పరిధి ఎక్కువగా ఉండటం, అధికారులు తక్కువగా ఉండడంతో వారు సారా తయారీ కేంద్రాలపై దాడులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. మద్యం దుకాణాల నిర్వహణ వాటి పనితీరుపై ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొందరైతే దీనిని అదునుగా చేసుకొని మద్యం దుకాణదారుల వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించిన విధంగా బెల్ట్ షాపులు లేకుండా నేరుగా మద్యం షాపుల్లోనే అమ్మే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.




# రైతు సేవా కేంద్రాల ద్వారానే ధాన్యం కొనుగోలు





జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 16 :** రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని,రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

రబీ 2024-25 సీజను ధాన్యం సేకరణకు సంబంధించి బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రెవెన్యూ, పౌరసరఫరాలు,వ్యవసాయం, సహకార, రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగోలు కమిటి సమావేశం నిర్వహించారు. కనీస మద్దతు ధర అమలు, రైతు సేవా కేంద్రాల నుంచి ధాన్యం కనుగోలు, తేమ శాతం, సీఎంఆర్, బ్యాంకు గారంటీలు, గోనె సంచులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్.. అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రైతుల ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు కనుగోలు చేయడానికి వీలు లేదన్నారు. కనీస మద్దతు ధరపై రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ధాన్యం సేకరణకు 225 కనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని రైతు సేవా కేంద్రంలోని టెక్నికల్ అసిస్టెంట్ రైతుల కళ్ళల వద్దకు వెళ్ళి ధాన్యాన్ని పరిశీలించి డేటా ఎంట్రీ ఆపరేటర్ ద్వారా ఆన్ లైన్ లో నమోదు చేసి వెహికల్ మూమెంట్ జీపిఎఫ్ ట్రాక్ చేసి మిల్లు కు పంపించడం జరుగుతుందన్నారు.రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులు, మధ్యవర్తులకు అమ్ముకొని మోసపోకుండా నాణ్యత ప్రమాణాలకు లోబడి తమ ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు మాత్రమే అమ్మాలన్నారు. జిల్లాలో నేటి వరకు 300 మంది రైతుల నుంచి సుమారుగా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ధాన్యము సేకరణకు అవసరమైన గోనె సంచులను, హమలీలు, రవాణాకు అవసరమైన వాహనాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. సేకరించిన ధాన్యాన్ని రైతు కోరిన రైస్ మిల్లుకు జీపీఎస్ తో కూడిన వాహనములో రవాణా చేయబడుతుందన్నారు.

రైతులు ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులు రవాణా వాహనాలను రైతులు స్వయంగా సమకూర్చుంటే ఆ సొమ్మును కూడా ప్రభుత్వం నేరుగా రైతు ఖాతాలలో జమ చేస్తుందని రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు.సమావేశంలో డీఆర్వో వెంకటరావు, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం దేవులా నాయక్, డీఎస్వో ఆర్ఎస్ఎస్ సీతారామరాజు, వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, పాడా పీడీ ఎ.చైత్రవర్షిణి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ బుల్లి రాణి, డీసీవో.. రాష్ట్ర రైస్ మిల్స్ అసోసియేషన్స్ సెక్రెటరీ వి.సూర్యప్రకాశ్ రావు, కాకినాడ జిల్లా రైస్ మిల్లు ప్రెసిడెంట్ ఎన్.రామకృష్ణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం.

- ప్రభుత్వ ప్రాధాన్యత.
- అంచనా కమిటీ తొలి సమావేశం లో ఎమ్మెల్యే వేగుళ్ళ.

**మండపేట. పెన్ పవర్ ఏప్రిల్ 16 :** కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం కు ప్రధాన ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు.

చిత్తూరు జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం తొలి ఎస్టిమేట్స్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత చిత్తూరు జిల్లా కలెక్టర్ ఛైర్మన్ వేగుళ్ళ కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఈ సమావేశంలో కమిటీ మెంబర్లు, అధికారులతో కలసి వేగుళ్ళ పలు అంశాలపై చర్చించారు.



# రైతులకు ఖచ్చితమైన ప్రయోగ ఫలితాలు ఇవ్వాలి -కలెక్టర్ నాగరాణి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమం దులు అందించే లక్ష్యంతో ఖచ్చితమైన ప్రయోగ ఫలితాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవా రం తాడేపల్లిగూడెంలోని ఎరువుల నియంత్రణ ఉత్తర్వుల ప్రయోగశాలను కలెక్టర్ సందర్శించారు . రాష్ట్రంలోనే మొట్టమొదటిగా తాడేపల్లిగూడెం ప్రయోగ శాలలో రూ.27 లక్షలతో ఏర్పాటు చేసిన అటోమిక్ అబ్సెర్షన్ స్పెక్ట్రో ఫోటోమీటర్ ను, రూ.21 లక్షలతో ఏర్పాటు చేసిన గ్యాస్ లిక్విడ్ చోరోమెటోగ్రఫీ మిషనరీని ప్రారంభించారు. ప్రయోగ పరీక్షలు నిర్వహించే విధానాన్ని శిక్షణ పొందిన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ యంత్రాల ద్వారా ఎరువులు, పురుగు మందుల్లో సూక్ష్మ, స్థూల పోషకాలను పరీక్షిం చేందుకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రయోగశాలలో సంవత్సరానికి 3 వేలు ఎరువులు, 2 వేలు పురుగుమందుల శాంపిల్స్ ను తనిఖీ చేసి నివేదికలను అందజేయడం జరుగుతుం దని, అలాగే విత్తనాలు, భూసార పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుం దని వారు వివరించారు. కలెక్టర్ అక్కడ పని చేస్తున్న వ్యవసాయ శాఖ ఏడిఏ, వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ బాధ్యతగా పని చేసి ప్రయోగశాలకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రయోగశాలకు అధునాతన ప్రయోగ యంత్రాలను అందించడం జరిగిందన్నారు. ఈ యంత్రం ద్వారా ఎరువులలో జింకు, కాపర్, మెగ్నీషియం తదితర సూక్ష్మ పోషకాలు లభ్యత తెలుసుకోవటానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే నాణ్యమైన ఎరువులను పరిశీలించి రైతులకు అందుబాటులోనికి తేవటానికి ఈ యంత్రాలు ఉపయోగపడతాయని అన్నారు. పురుగుమందుల ల్యాబ్ రేటరీ జి ఎల్ ఎస్ విశ్లేషణలో బాగా వస్తుందని అన్నారు. దేశ రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా తాడేపల్లిగూడెంలోనే రీజనల్ కోడింగ్ సెంటర్, ప్రయోగశాల ఉండటం చాలా గొప్ప విషయం అన్నారు. రాష్ట్రం మొత్తం ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు శాంపిల్స్ను సేకరించి తాడేపల్లిగూడెం, అమరావతి, విశాఖపట్నం, తిరుపతి రీజనల్ కోడింగ్ సెంటర్లకు పంపడం జరుగుతుందని చెప్పారు. అక్కడ నుండి బాపట్ల, తాడేపల్లిగూడెం, అనంతపురం ప్రయోగశాలలకు పంపి పరీక్షల నిర్వహించి పరీక్ష ఫలితాలను తిరిగి డీకోడింగ్ సెంటర్ లకు పంపడం జరుగుతుందన్నారు. ప్రయోగ ఫలితాలలో నాణ్యత లోపిస్తే కేసులు బుక్ చేయడం జరుగు తుందని, తాడేపల్లిగూడెం సెంటర్లో నిర్వహించిన పరీక్ష ఫలితాలు సంబంధించి 101 కేసులను రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు.

అనంతరం వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో మామిడి మొక్కను జిల్లా కలెక్టర్ నాటారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఏడిఏ జె.శశి బిందు, డిడి శ్రీనివాస్, ఏవోలు వై.ఇందిరా ఝాన్సీ, ఏడిఏ మురళీకృష్ణ, తదితరులు ఉన్నారు.



# సేవా మూర్తికి ఉగాది నంది పురస్కారం...





- సేవే మార్గం - సేవే లక్ష్యమంటూ ముందుకు సాగుతున్న గంగాధర్
- సేవకు తగిన గుర్తింపు లభించిందంటూ హర్షం

**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 16 :**సమాజ హితం కోరి పనిచేసే పలువురు సేవ మూర్తులకు ప్రతి ఏటా ఉగాది పర్వదినాన అందించే ఉగాది నంది అవార్డుల ప్రదానోత్సవం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన బొల్లు వెంకట కృష్ణ గంగాధర్ అనే గురుస్వామి నిత్యం ఆధ్యాత్మిక సేవ, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా మన్ననలు పొందిన వ్యక్తికి ఉగాది నంది పురస్కారం లభించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బొల్లు వెంకట కృష్ణ గంగాధర్ ధర్మవరం గ్రామానికి చెందిన వాడైనప్పటికీ మండల కేంద్రం కిర్లంపూడిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్ట్ గా అక్కడ ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తూ ఎందరో మన్ననలను సొంతం చేసుకున్నారు.

**అందరి బంధువులం - అయ్యప్ప సేవకులం సేవా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు.....**

అందరి బంధువులం అయ్యప్ప సేవకులం అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా శబరిమల అయ్యప్ప స్వామి నామకరణంతో ఏర్పాటు చేసి తద్వారా ఏ.బి.ఏ.ఎస్ బృందం సభ్యులు ప్రత్తిపాడు, పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట, తుని నియోజకవర్గాల్లో ఎందరో అభాగ్యులను అనాథలను ఆదరిస్తూ వారికి అన్ని విధాల చేయూత అందించి పెద్ద మనుస్సు చాటుకోవడంలో సఫలీకృతమయ్యారు. ఆ సేవలను గుర్తించిన కేంద్ర కమిటీ పెద్దలు 2024-2025 నవంబర్ 4 వ తేదీన దండపాణి గురువు జయంతి వేడుకలతో పాటు అయ్యప్ప గురు స్వాములను సత్కరించి, చేసిన మరెన్నో సేవా కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని అందించిన సేవలకు బదులుగా ఈ పురస్కారాన్ని గంగాధర్ అందుకునేందుకు అర్హుడని ఆయన సన్నిహితులు పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు పొందిన సాంస్కృతిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రముఖ హాస్యనటుడు ఎం. బాబుమోహన్ మరియు కేరళ పరుశురాం వంశీకులు శివ తంత్రిగారు చేతుల మీదుగా ఉగాది నంది పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని, పురస్కారాన్ని అందుకోవడం నాపై మరింత బాధ్యతను పెంచిందని, మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తూ ఆపదలో ఉన్న వారికి నా వంతు సహాయ సహకారాలను చేసేందుకు కృషి చేస్తానని గంగాధర్ వివరించారు. సేవా తత్పరుడు బొల్లు వెంకటకృష్ణ గంగాధర్ నంది అవార్డు పురస్కారం అందుకున్నాడన్న సమాచారం తెలుసుకున్న శబరిమల ఆలయ ప్రధాన అర్చకులు మెయిల్ శాంతైన మురళి నంబూద్రి, అలాగే గురుస్వామి దండపాణి కుమారుడు వేలు గురుస్వామి అదేవిధంగా ధర్మవరం గ్రామం పెద్దలు బొల్లు కొండబాబు, దాట్ల అప్పన్న బాబు మరియు అయ్యప్ప స్వాములతో పాటు కిర్లంపూడి పి.హెచ్.సి వైద్యులు బి. రాంబాబు నాయక్, పి. సాయి హేమాంజలి తదితర వైద్య ఆరోగ్య సిబ్బంది గంగాధర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సోనియా రాహుల్ పై చార్జి షీట్లు అన్యాయం-కామన ప్రభాకరరావు.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 16 :**నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసు లో కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శ్యామ్ పిట్రోడా, పాత్రికేయులు సుబేధన్ ల పై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అన్యాయం గా ఛార్జ్ షీట్ వేశారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు పేర్కొన్నారు.

దీనిపై ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశం మేరకు బుధవారం రాజమండ్రి లోని కేంద్ర ప్రభుత్వ అదనపు ఇన్కమ్ టాక్స్ కార్యాలయం వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ కేంద్రం లోనీ బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నేతలు పై ఈ డి, సిబిఐ డిపార్ట్మెంట్ లను ఉపయోగించి తప్పుడు కేసులు వేసి భయపెట్టాలని చూస్తున్నారని పేర్కొన్నారు . రాహుల్ గాంధీ ప్రజలలో రోజు, రోజుకి బలపడుతుండడం తో ప్రధాని మోడీ తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల గుజరాత్ రాష్ట్రంలో ఏఐసీసీ సమావేశం నిర్వహించిన తర్వాత అక్కడ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయినట్లు తెలిసి మోడీ సర్కారు కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నదనీ పేర్కొన్నారు. ఈ నిరసన కేవలం ఆరంభం మాత్రమే నని, ముందున్నది మహా పోరాటాలు అని పేర్కొన్నారు. తక్షణం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పై పెట్టిన కేసులు ఉపసంహరించాలని కామన డిమాండ్ చేశారు. అనంతరం అదనపు ఆదాయ పన్ను ల శాఖ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మార్టిన్ లూథర్, డాక్టర్ వడయార్, అబ్దుల్లా షరీఫ్, పట్నాల శ్రీనివాస్, తాడాల కొండరాజు, మగ్గం జాకబ్ రాజు, కుచ్చు బాబీ, వల్లభదాస్ చిన్న, బెజవాడ రంగ,చంద్రరావు, దేవత సుధాకర్, చౌదరి, సత్యనారాయణ, సురేష్, బిల్డర్ బాబీ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోరుకొండ కొండ కొండపైకి రోప్ వే నిర్మాణం పట్ల హర్షం.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 16 :**ఎమ్ పి పురందేశ్వరి,ఎమ్మెల్యే బత్తుల రామకృష్ణ కృషి తో కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి కొండపైకి రోప్ వే వేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఆ స్వామిని దర్శించుకోవాలంటే మెట్లు ఎక్కలేక ఇబ్బందులు పడతున్నారని పేర్కొన్నారు

రాష్ట్ర వ్యాప్తంగా ఐదు చోట్ల రోప్ వే ఏర్పాటుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. తద్వారా ఆయా ప్రాంతాల పర్యాటకంగా అభివృద్ధి చెందుతాయన్నారు విజయవాడ, చిత్తూరు, పల్నాడు, కర్నూలు, కోరుకొండ ఈ జాబితాలో ఉన్నాయన్నారు. త్వరలోనే పుష్కరాలు వస్తున్నాయనీ ఆ లోపు ఈరోపే వే సిద్ధం చేయబోతున్నారని తెలిపారు.

# నీ భార్యకు ఎంపీపీ పదవికి మద్దతు పలికితే కోసం 40 లక్షల రూపాయలు ఇస్తానన్న గుర్తుందా..?



**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 16:**గత 43 సంవత్సరాలుగా ప్రజాసేవకే అంకితమైన మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లిమూలారెడ్డి, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కుటుంబాన్ని విమర్శించే అర్హత మీకు ఉందా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ మహిళా నాయకురాలు కర్రి శేషారత్నం సూటిగా ప్రశ్నించారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేను, మీ భార్య ఆదిలక్ష్మి ఎంపీటీసీలుగా గెలుపొందినప్పుడు మీరు నా దగ్గరకు 40 లక్షల రూపాయలు ఇస్తానని ఎంపీపీ పోటీ నుంచి తప్పుకోవాలని ఆశ చూపితే నా భర్త కర్రి లక్ష్మీనారాయణ రెడ్డి ( లచ్చా రెడ్డి ) 40 లక్షలకు ఒక్క రూపాయి కలిపి నీకు తిరిగి నీకు ఇస్తాను నీవు మద్దతు పలుకుతావా అని అడిగిన విషయాన్ని మర్చిపోయారా అని జ్ఞాపకం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి టికెట్ రాకుండా మీరు ఎన్ని కుయుక్తులు పన్నారో, ఎన్ని కోట్లు కుమ్మరించారో అనపర్తి నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసన్నారు. దేవుని సహకారం ప్రజల ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే మీరు ఎన్ని కుట్రలు చేసినా రామకృష్ణారెడ్డి విజయాన్ని ఆపలేకపోయారని అన్నారు. ఇటీవల జరిగిన తప్పుడు వ్యవహారాలన్నీ మీరు చేసి ఎదుటి వారి మీదకి నెట్టడం సూర్యనారాయణ రెడ్డి కి అలవాటేనని ఇది అతని రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. గతంలో సత్య ప్రమాణాల సమయంలో ఎవరు దొంగ ప్రమాణాలు చేశారో, ఎవరు నిజాయితీగా చేశారో బిక్కవోలు వినాయకుడు, ప్రజలు తీర్పు ఇచ్చారని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబం మీద అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జుత్తుక సూర్యకుమారి, జనసేన ఇంచార్జ్ రవాడ నాగు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ద్వారపూడి లో కందుకూరి వీరేశలింగం జయంతి.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 16 :**సంఘం సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండపేట మండలం లోని ద్వారపూడి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది.బాల్య వివాహాల పట్ల సమాజంలో చైతన్యం తీసుకుని వచ్చరని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.వితంతు పునర్వివాహం, మహిళలకు పురుషులతో సమానంగా చదువుకునే హక్కు ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టిన మహనీయుడని కొనియాడారు.గోదావరి జిల్లాల్లో ఆయన జన్మించడం మనందరికీ అదృష్టంగా భావించాలని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కంకటాల మురళీకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ జ్యోతి, రామలక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గజ్జరంలో మరిచర్ల శ్రీనివాస్ దాతృత్వంతో నేచురల్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు





**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 16:**గజ్జరం గ్రామ సర్పంచ్ గండి రాంబాబు అభ్యర్థన, సూచన మేరకు మరిచర్ల శ్రీనివాస్ తండ్రి మరిచర్ల వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం సుమారుగా 5 లక్షల రూపాయల వ్యయంతో గజ్జరం చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలలో మరెక్కడా లేనివిధంగా ప్రజా ఆరోగ్య ప్రయోజనాల దృష్టిలో పెట్టుకుని పురాతనకాల పద్ధతిలో వాటర్ ట్యాంక్ ను నిర్మించడం జరిగింది. ఈ వాటర్ ట్యాంక్ రెండు విభాగలుగా విభజించి పైభాగం లేయర్లో 40 మిల్లీ మీటర్ల బ్లాక్ మేటల్, గ్రావెల్, ఇసుకను సమాపాళ్ళలో ఒక్కొక్క యూనిట్ చొప్పున లేయర్ గా వేయడం జరిగింది. అలా వేసిన వాటిలో గోదావరి నీటితో నింపడం జరుగుతుంది. తర్వాత ఆనీరు శుద్ధి చేయబడి పైభాగంలో ఉన్నా రంధ్రాలు ద్వారా క్రింద భాగంలో ట్యాంక్ లోకి ఫిల్టర్ అయ్యి మంచి నీరు రావడం జరుగుతుంది.

ఈ విధంగా స్వచ్ఛమైన, సహజ సిద్ధంగా ఉన్న మంచినీటిని త్రాగడం వలన ప్రజలు మోకాళ్ళ నొప్పులు, మరే ఇతరత్ర ఆరోగ్య సమస్యలా బారిన పడకుండా ఉండవచ్చని నిపుణులు తెలిజేశారు. ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు గ్రామ పంచాయతీలో తీర్మానం చేసి తదుపరి గోదావరి పైపు లైన్ నుండి మంచినీరు కనెక్షన్ తీసుకోవడానికి నీటిపారుదల శాఖ డిపార్ట్మెంట్ ఏఈ సూర్జాన్, సంబంధిత అధికారులకు, సహకరించిన గ్రామ సర్పంచ్, పంచాయతీ సిబ్బందికి దాతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఎటువంటి హంగు, ఆర్భాటం లేకుండా దాత మరిచర్ల శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు, నాయకులు సమక్షంలో గ్రామ పెద్దల అశీస్సులతో తన స్నేహితులు మధ్య నిరాడంబరంగా ప్రారంబోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ప్రజల ఆరోగ్య ప్రయోజన దృష్ట్యా మరిచర్ల శ్రీనివాస్ చేసిన ఈ మంచి పనికి గ్రామ ప్రజలు, నాయకులు వారికి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

# తిరుమల లో ఎమ్మెల్యేవేగుళ్ళ. స్వాగతం పలికిన ఓ.ఎస్.డి.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 16 :** రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళజోగేశ్వరరావు తిరుమల లో పర్యటిస్తున్నారు.

మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ హోదాలో మొదటిసారిగా తిరుమల వెళ్ళారు. ఈ సందర్భంగా టిటిడి ఓ.ఎస్.డి. నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

# స్వయం ఉపాధి కోసం రుణాలు వినియోగించాలి



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్:16:**స్థానిక మండల మహిళ సమాఖ్య సీతానగరం శ్రీ శక్తి భవనం నందు మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి కందికట్ల అరుణ కుమారి ఆధ్వర్యంలో గ్రామ సంఘం సహాయకురాలకు సమీక్ష సమావేశం నిర్వహించారు, సదరు సమావేశానికి గౌరవ ప్రాజెక్టు డైరెక్టర్ ఎమ్ వి.వి. ఎస్ మూర్తి మరియు ఏపిఎమ్ ఐబి శ్రీనుబాబు హాజరు అయ్యారు. సమీక్ష సమావేశంలో భాగంగా జీవనోపాదుల వార్షిక ప్రణాళిక సర్వే నిమిత్తం రివ్యూ చేయడం జరిగింది. అదే విధంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు అందరు రుణాలు అన్నిజీవనోపాదులు కొరకు వినియోగించాలనిసబ్యురాలకు

అవసరం అయ్యే సమయానికి రుణం అందించడం సర్వే ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. సంఘాలు మరియు గ్రామ సంఘాలు అన్ని ఏ గ్రేడింగ్ లో ఉండాలని అన్నారు. అర్హత కలిగిన వారికి ఈ శ్రమ్ ఇన్స్యూరెన్స్ చేయించాలని మరియు పిఎమ్ సూర్య ఘర్ సోలార్ విద్యుత్ గురించి వివరించారు,పుస్తక నిర్వహణ రికవరీలు ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ కొరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

ఈ సమావేశంలో ఏపీఎమ్ జిలానీ సి.సి.డి లక్ష్మీ, ఎమ్ వెంకట లక్ష్మీ, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు,

# దివ్యంగులకు ఎలక్ట్రికల్ సైకిల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే సొంగా రోషణ్ కుమార్



**లింగపాలెం,పెన్ పవర్, ఏప్రిల్ 16:**ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామం లో గ్రామ సచివాలయం వద్ద గల హై స్కూల్ ప్రాంగణం లో గల భవిత దివ్యంగుల పాఠశాల లో చదువుతున్న దివ్యంగా విద్యార్థుల కు ప్రభుత్వం ఉచితంగా అందించిన 14 ట్రై సైకిల్స్( ఎలక్ట్రికల్ సైకిల్స్ ) శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ పంపిణి చేశారు,కార్యక్రమం లో స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు, విద్యాధికారులు, మండల అధికారులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేయడం కోసంమే రాజకీయాల్లోకి వచ్చా

- రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల
- కళ్యాణ మండపానికి 2 లక్షలు విరాళం ప్రకటన



**గోకవరం, పెన్ పవర్,ఏప్రిల్ 16:** ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, సొంత డబ్బులు ఖర్చు పెట్టి ప్రజలకు సేవ చేస్తున్నానని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు అన్నారు.బుధవారం ఆయన గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలోని రామాలయం వద్ద నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో సీతారాములువారిని దర్శించుకున్నారు. అన్న సమారాధన కార్యక్రమానికి 5 వేల రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం కొరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలోని గౌరీ సెంటర్ రామాలయం వద్ద బుధవారం నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి, భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీరంగపట్నం తన సొంత కుటుంబం లాంటిదన్నారు. ఈ గ్రామంలో ఆలయాల అభివృద్ధికి సుమారు 15 లక్షలు రూపాయలు విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. గౌరీ సెంటర్లోని కళ్యాణమండపం పై భాగం రేకుల షెడ్ నిర్మించడానికి సుమారు 4 లక్షల రూపాయలు ఖర్చవుతుందని, ఇందుకు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావు కోరారు. స్పందించిన ఆయన మొదటి విడతగా రెండు లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామస్తులు కంబాల శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా పూలమాలతో సత్కరించారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పసల గణేష్, నాగ రమేష్, వీరాంజలి పచ్చారి నరసింహమూర్తి , కరణం కోటేశ్వరరావు, అచ్యుతాపురం శ్రీరంగపట్నం, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల చేతిలోనే ప్రభుత్వం



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,ఏప్రిల్ 16 :** ప్రజల చేతిలో ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, ఇది ప్రజా ప్రభుత్వం అని నిరూపించిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని దేనిని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు అన్నారు. బుధవారం బర్రింకలపాడు క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్లో మనమిత్ర వాట్సప్ గవర్నర్స్ ద్వారా మనకు కావలసిన ప్రభుత్వ సేవలను పొందవచ్చని సూచించారు .పొలం అడంగల్, కులం ,డేట్ అఫ్ బర్త్, ఇతర సర్టిఫికెట్లు కావాలంటే 955 23 00 00 9 నంబర్ నీ సేవ్ చేసుకొని హాయ్ అని మెసేజ్ చేయాలని అన్నారు. మన పనులు చేసుకుంటూనే ప్రభుత్వ సేవలను పొందవచ్చని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# షైనింగ్ స్టార్స్ - 25 లో రాష్ట్ర స్థాయిలో డి సాయిలక్ష్మి కి ప్రథమ స్థానం

**అభినందించిన సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 16** :అమరావతిలో నిర్వహించిన షైనింగ్ స్టార్స్ - 25 లో రాష్ట్ర స్థాయిలో కళాశాలకు చెందిన డి. సాయిలక్ష్మి ఎలక్ట్రానిక్స్ గ్రూపులో 1000కి 982 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని కాకినాడ పి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మావూరి తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకొని కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఆ అమ్మాయిని ఏమవుతావని అడుగగా సాయిలక్ష్మి డిగ్రీ పూర్తి చేసి గ్రూప్స్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అవుతానని చెప్పగా మంత్రి తను ఏమి చదివితే అంత ప్రభుత్వమే ఉచితంగా చదివిస్తుందని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా సాయిలక్ష్మిని ,వారి తల్లి తండ్రులను ఇంటర్మీడియెట్ బోర్డు కమిషనర్ కృతిక శుక్లా,స్థానిక నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు పిల్లి శివ ప్రసాద్,నిరంజన్ కుమార్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు .

# బెల్లం సరఫరా చేసినందుకు 50,000 జరిమానా విధించిన మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారు





**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:16:**ఏలూరు జిల్లా చింతలపూడి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.యన్.ప్రభుకుమార్ వారి ఆదేశాలు మేరకు, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ ఆఫీసర్ (డి పి ఈ ఓ) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆధ్వర్యంలో నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా భుక్య వేంకటేశ్వర రావు మరియు నాయిన, అను వ్యక్తి కు సంబంధించిన ప్లాస్టిక్ డ్రమ్స్ లో నిల్వ ఉంచిన (750) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి ,రెండు లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకొని అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది,అలాగే పాత నాటు సారాయి కేసులలో (5) గురు నిందితులు భూక్యా బుజ్జి, పలగాని రాటాలు, ఇంజుమూడి రాంబాబు, భాస్కర శ్రీ సాయి రంగ ప్రకాష్,వజ్రపు మహేశ్వర రావు బైండ్ ఓవర్ బాండ్ ఉల్లంఘన చేసినందుకు గాను మండల మెజిస్ట్రేట్ వారు జరిమాన విధ్ధించినారు,ఈ రోజు చింతలపూడి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారు నాటు సారా నిందితుడు కి బెల్లం సరఫరా చేసినందుకు రూ:యాభైవేలు జరిమానా విధించినారు, ఈ దాడులలో చింతలపూడి పోలీసు సి.ఐ . రాజశేఖర్ , పోలీసు ఏ యస్ ఐ,పోలీసు హెడ్ కానిస్టేబుల్, భీమడోలు స్టేషన్ సి.ఐ. బి.సత్యనారాయణ, ఏలూరు స్టేషన్ సి.ఐ. ధనరాజ్ , ఏలూరు ఎన్ఫోర్స్మెంట్ సి.ఐ.ఫణి కుమార్ , ఈ యస్ టీ యఫ్ ఏలూరు ఎస్.ఐ.ఎండీ.ఆరిఫ్ , స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు

# కందుకూరి జీవితం ఆదర్శప్రాయం-ఎంపీడీవో రాజు.





**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 16:**కందుకూరి వీరేశలింగం జయంతి, తెలుగు రంగస్థలం దినోత్సవం సందర్భంగా బాలమందిరం ఆధ్వర్యంలో ఆలమూరు శాఖా గ్రంథాలయంలో బుధవారం నిర్వహించిన వేడుకలు అందరినీ అలరించాయి. బాలమందిరం వ్యవస్థాపక అధ్యక్షులు అంగర గోపాలాచార్యులు (కృష్ణ శ్రీ) అధ్యక్షతన జరిగిన వేడుకల్లో విశిష్ట అతిథిగా ఎంపీడీవో రాజు ముఖ్యఅతిథిగా ఎంఈఓ 1 భమిడిపాటి అప్పాజీ, గ్రంథాలయాధికారి తమ్మా నమశ్శివాయ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సంధిపూడి ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటిక అందరినీ అలరించింది. ఈ నాటికలో వీరేశలింగంగా ఎం పూర్ణచంద్రరావు, పున్నమ్మగా టి రామదీపిక, మంత్రాల మర్రిడయ్యగా టి భాగ్యశ్రీ, శిష్యునిగా జి వి మణికంఠ స్వామి నటించారు. ఇక ఆలమూరు ఎంపీపీ మోడల్ ప్రైమరీ పాఠశాల-1కి చెందిన 5వ తరగతి విద్యార్థి మానుపల్లి జయశంకర్ వేణుగోపాల్ ప్రదర్శించిన వీరేశలింగం వేషధారణ అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వ్యవహరించిన ఎంపీడీవో రాజు మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం జీవితం ఆదర్శప్రాయమని, తన జీవితాన్ని అంతా సామాజిక రుగ్మతలపై పోరాడడానికి వినియోగించారని అన్నారు. తన కుమారునికి సైతం వితంతువుతో వివాహం జరిపించడం ద్వారా ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. విద్యార్థులు కందుకూరిని ఆదర్శంగా తీసుకొని ముందడుగు వేయాలని ఎంఈఓ భమిడిపాటి అప్పాజీ అన్నారు. అనంతరం నాటిక పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు, నాగరాణి, పాఠకులు రామకృష్ణ,కిరణ్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా






**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:16:**ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణం డిగ్రీ కాలేజీ లో కళాశాల యాజమాన్యం, శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ప్రారంభించారు, ఈ జాబ్ మేళా కు నిరుద్యోగ యువత కు అవకాశం కల్పించడానికి సుమారు పదకొండు కంపెనీల సీఈఓ లు హాజరైనారు, నిరుద్యోగ యువత సుమారు నాలుగు వందల మంది కి పైగా హాజరైనారు, కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడు తూ నిరుద్యోగ యువత అందరికి ఇంటర్వ్యూ లు నిర్వహించి అర్హులైన అందరికి సుమారు రెండు వందల మందికి ఉద్యోగ కల్పనా దిశగా ముందుకెళ్తున్నామని ఈరోజు ఇంతమంది ఇక్కడకు రావడానికి ముఖ్య కారకులు శాసన సభ్యులు రోషన్ కుమార్ సహకారం ఎంతగానో ఉందని మాట్లాడారు,
శాసన సభ్యులు మాట్లాడుతూ ఇంతకుముందు తన ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించి 42 మందికి జాబ్ లెటర్స్ ఇచ్చామని, ముఖ్యమంత్రి గారు చేపట్టిన పి4 కార్యక్రమం లక్ష్యాదిశగా ముందుకెళ్తున్నామని తెలియజేసారు, సెలెక్ట్ అయినా వారికీ జాబ్ లెటర్స్ అందించారు, అనంతరం కాలేజీ యాజమాన్యం శాసన సభ్యుల వారిని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమం లో చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి ఉన్నారు.

# సానా ప్రజా దర్బార్ కు విశేష స్పందన -112 వినతులు స్వీకరణ

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 16 :**సానా సతీష్ బాబు క్యాంపు కార్యాలయం లో పార్టీ ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్య లో ప్రజలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు హాజరు అయ్యి వారియొక్క వినతులు ఇవ్వడం జరిగింది. సుమారు 112 వినతులు స్వీకరించగా, తక్షణమే పరిష్కరించగలిగే 14 వినతులని పరిష్కరించటం జరిగింది. మిగిలిన వాటిని సంబంధిత శాఖలకు పంపించి, త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటాం అని భరోసా ఇవ్వటం జరిగింది. కొన్ని పరిష్కారం కానీ సమస్యలని న్యాయస్థానం పరిధి లో వున్న సమస్యలని ఇక్కడ పరిష్కరించలేమని వారికి వివరించటం జరిగింది. ఎంపీ ఆదేశాల మేరకు, ప్రతి ఒక్కరి సమస్యను వినిపించే లక్ష్యంతో ఈ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఎంపీ బృందం చేపట్టింది. ఇది క్రమంగా రెండో వారానికి చేరుకుంది, ఇది ప్రజల పట్ల ఎంపీ సానా సతీష్ బాబు నిబద్ధతకు నిదర్శనం.ఎంపీ స్వయంగా హాజరు కాకపోయినా, ప్రతి వినతిని నమోదు చేసి ఆయన దృష్టికి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రయత్నం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతోంది.ఈ కార్యాలయం ప్రతి ఒక్కరికీ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటుంది, ప్రజల సమస్యలు వినడానికి, పరిష్కరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఎంపీ సానా సతీష్ బాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే తనయుడు ప్రొఫెషనల్ వింగ్ చైర్మన్ మోహన్ వర్మ,కాకినాడ సిటీ ప్రెసిడెంట్ మల్లిపూడి వీరు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, జిల్లా ప్రజా పరిషత్ ప్రతిపక్ష నేత తోట నవీన్,పార్టీ నాయకులూ నులుకుర్తి వెంకటేశ్వర రావు,మాజీ జడ్పీటీసీ నేత కాకర్ల చలపతి, మాజీ డిప్యూటీ మేయర్ అరిగేలా శ్రీనివాస్ (బున్నీ), చింతపల్లి అర్జున్, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, అంకంరెడ్డి రాంనాయుడు,నాగిరెడ్డి బుజ్జి, న్యూటన్ ఆనంద్, టీడీపీ మండల అధ్యక్షులు రాందేవ్ సీతయ్యదొర, కాలా శ్రీను, చలపతి, శేషు అధికసంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారని క్యాంపు కార్యాలయం ఇంచార్జి మేక లక్ష్మణ మూర్తి తెలియజేశారు.




# వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా కదం తొక్కిన ముస్లింలు






**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 16 :** ముస్లిం మైనారీటిల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు కు వ్యతిరేకంగా కాకినాడ నగరంలో ముస్లింలు కదంతొక్కారు.

వక్ఫ్ సవరణ చట్టంను రద్దు చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తామని ముస్లిం వక్ఫ్ జేఏసి నాయకులు స్పష్టం చేసారు.-కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొని వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు 2025న

వ్యతిరేకిస్తూ కాకినాడ నగరంలో ముస్లిం వక్ఫ్ జేఏసి కాకినాడ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం మధ్యాహ్నం ముస్లిం కాకినాడ నగరంలో కదంతొక్కరు.కాకినాడ మెయిన్ రోడ్డులోని జామియా మస్జిద్ నుండి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు.ముస్లిం వక్ఫ్ జేఏసి కో కన్వీనర్ ప్రముఖ న్యాయవాది జవహర్ ఆలీ నేతృత్వంలో ఈ ర్యాలీ శాంతియుతంగా సాగింది.వక్ఫ్ ను కాపాడండి రాజ్యాంగాన్ని రక్షించండి అంటూ నినాదాలు చేసారు.కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీ సాగింది. కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలిని ముస్లిం వక్ఫ్ జేఏసి కాకినాడ కో కన్వీనర్ జవహర్ అలీ,జెఏసి నాయకులు తాజువుద్దీన్, అబ్దుల్ బషీరువుద్దీన్,రహ్మాన్ ఖాన్, రహీం, కుతుబుద్దీన్, జిలాని దురాని, ఇమామ్లు అబ్దుల్ రజాక్ రిజ్వీ, గౌస్ మొహిద్దీన్, మాజీ కార్పొరేటర్ తహీరాఖాతూన్,జమాతే ఇస్లాం హింద్ నాయకురాలు నజ్మాలు కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా జవహర్ అలీ, నజ్మా, ఇమామ్ గౌస్ మోహిద్దీన్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025ను వ్యతిరేకిస్తున్నామన్నారు.వక్ఫ్ ఆస్తులన్నీ కూడా ఎవరో ముస్లిం దాతలు ఎప్పుడో తమ అభీష్టం ప్రకారం ముస్లిం సమాజం కోసం త్యాగం చేసి దానం చేసిన ఆస్తులే కాని ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులుకావు అని అన్నారు. నిజానికి ఈ చట్టం వక్ఫ్ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం,సామర్థ్యాన్ని పెంచడానికి ఉద్దేశించబడిందని చెప్పబడినప్పటికి ఏ ఒక్క రాష్ట్ర వక్ఫ్ బోర్డు కాని, ముస్లిం సంస్థలు కానీ ముస్లిం నాయకులుగానీ కోరకుండానే ఈ చట్టాన్ని చేయటం వెనుక ఉన్న విశ్వసనీయత ప్రశ్నార్థకంగా ఉందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ నగరంలోని అన్ని మస్జిద్ ల కమిటీ సారధ్యంలో ముస్లిం మహిళలు, యువకులు, పార్టీలకు అతీతంగా ముస్లిం పెద్దలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలి వచ్చి విజయంతం చేసారు. సిపిఎం నాయకులు ఈ ర్యాలీకి మద్దతుగా వచ్చి ర్యాలీలో పాల్గొన్నారు.

# యమ్ పి మరియు ఎమ్మెల్యే కృషితో అభివృద్ధి బాటలో చింతలపూడి





**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:16:**ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణం లో ఏరియా హాస్పిటల్ నందు ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ మరియు ఎంపీ పుట్టా మహేష్ కృషి ద్వారా చింతలపూడి ఏరియా హాస్పిటల్ కి పది లక్షల రూపాయల విలువైన వైద్య సామగ్రి పరికరాలు రావడం జరిగింది, ఈ సామాగ్రి ని గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ మరియు శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ కలిసి హాస్పిటల్ సూపరింటెండెంట్ అందించడం జరిగింది, ఈ కార్యక్రమం లో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## కామ్రేడ్ కొరపాటి ఆశయాలను కొనసాగిద్దాం




**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 16:** మండల కేంద్రమైన ఆలమూరులో తొలితరం కమ్యూనిస్టు కామ్రేడ్ కొరపాటి నారాయణ మూర్తి 18వ వర్ధంతి సభను బుధవారం సీపీఐ మండల కార్యదర్శి కె రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీని బలోపేతం చేసి, అనేకమంది కార్యకర్తలను, నాయకులను తయారు చేసిన వ్యక్తి,మానవతావాది కామ్రేడ్ కొరపాటిని,అలాంటి వ్యక్తి ఆశయాలను కొనసాగించాలన్నారు. అనంతరం ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వి శ్యామ్ మాట్లాడుతూ యానాదుల సంఘం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన నాయకుడు కొరపాటని,అగ్నికుల క్షత్రియులకు సొసైటీ నిర్మాణం చేసి,దళితులకు లంక భూముల కోసం అనేక పోరాటాలు చేసి సాధించిన వ్యక్తి కామ్రేడ్ కొరపాటి నారాయణ మూర్తి అని అలాంటి వ్యక్తి అమరజీవని కొనియాడారు. కొరపాటి శిష్యులు వేమగిరి నరసింహ మూర్తి, ఆనంద్, ఏసురాజు, రాజగోపాల్, వంటిపల్లి కృష్ణ మూర్తి, వంటిపల్లి పాపారావు పాల్గొని అనేక విషయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు,కమ్యూనిస్టు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా చింతలూరు ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవం



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 16:**ఆలమూరు మండలంలోని చింతలూరు ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి 1 బి.అప్పాజీ హాజరై పాఠశాలలో వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య వలన ఉత్తమ ఫలితాలు సాధ్యమని తెలిపారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల్లో స్ఫూర్తిని కలిగించేలా స్నాతకోత్సవం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వుడత వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు వాసా నాగ వీర దుర్గాప్రసాద్, సిఆర్ఎంటి అపర్ణ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప**



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో స్థానిక నాయకులు కృషి చేయాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నియోజవర్గ స్థాయి పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతీ బుధవారం టీడీపీ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న నాయకులు, కార్యకర్తలు అంతా క్లస్టర్ కమిటీ నుంచి మండల స్థాయి కమిటీ వరకు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. కమిటీల నాయకులంతా గ్రామాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలన్నారు. టీడీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే నియోజకవర్గ పరిధిలో రూ. 80 కోట్లమేర అభివృద్ధి పనులు పూర్తి చేసినట్టు చెప్పారు. నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలకు రూ. 3 కోట్లు చొప్పున నిధులను తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టినట్టు పేర్కొన్నారు. ప్రతీ కార్యకర్త కేవస్ఎస్ లో చేరి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల్లోకి వెళ్లాలని, పార్టీ నియమ, నిబంధనలకు కట్టుబడి నిబద్ధతతో పనిచేయాలన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరించి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలు ప్రజా సమస్యలపై వినతులు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజాసూరిబాబు రాజు, అడబాల కుమారస్వామి, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూకాలమ్మ హుండీ ఆదాయం రూ.11.81 లక్షలు



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** మండల పరిధిలోని కాండ్రకోట గ్రామంలో కొలువై ఉన్న నూకాలమ్మ అమ్మ వారి హుండీల ఆదాయాన్ని దేవాదాయ ధర్మాదాయ అధికారుల సమక్షంలో సోమవారం లెక్కించినట్లు నూకాలమ్మ దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి ఆర్. సౌజన్య తెలిపారు. 34 రోజులకుగాను రూ.11,81,458 ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ అధికారులు కె. సోమరాజు, కె.వి.వి. వేణుగోపాల్, డి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ‘ఉపాధి’ ఫీల్డ్ అసిస్టెంట్ల ఆందోళన

**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం అమలులో కీలకంగా వ్యవహరిస్తున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన పనులను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, విద్యార్హతలు, అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ అవకాశాలు, అలాగే మండల స్థాయిలో బదిలీ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికీ ఎఫ్టిఇ అమలు చేస్తూ ప్రమాదవశాత్తూ మరణించిన వారికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. అనంతరం ఉపాధి హామీ కార్యాలయ ఏపీవో డి. సుధీర్ కు



వినతి పత్రం అందజేశారు.

## నవభారత్ మౌలిక సామాగ్రి పంపిణీ



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 16 :**జీలుగుమిల్లి ప్రభుత్వాసుపత్రికి జంగారెడ్డిగూడెం నవభారత్ పామాయిల్ (ఏఎస్ చౌదరి ఫౌండేషన్ సిఎస్ఆర్ యాక్టివిటీ-ఎన్ బి ఎల్ ) ఫ్యాక్టరీ మౌలిక సామాగ్రి అందించి తన సేవా గుణాన్ని చాటుకుంది. బుధవారం నవభారత పామాయిల్ ఫ్యాక్టరీ పి ఆర్ ఓ ఏవి రాఘవరావు రూ. 5.00 లక్షలు విలువైన (కంప్యూటర్, ఏసి, బీరువాలు, కుర్చీలు, ఫ్యాన్లు) అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ ఆసుపత్రికి రోగుల సౌకర్యార్థం ఉచితంగా సామాగ్రి అందజేయడం పట్ల పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఫ్యాక్టరీ పిఆర్వో ఏవి రాఘవరావు మాట్లాడుతూ ఎస్ ఎస్ చౌదరి ఫౌండేషన్ పోలవరం నియోజకవర్గంలో రూ 45.00 లక్షల రూపాయలు విలువైన సామాగ్రిని ప్రభుత్వ ఆసుపత్రులకు అందించిన తెలిపారు. జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రికి గత సంవత్సరం కూడ రూ. 5.5 విలువైన సామాగ్రిని అందించినట్లు తెలిపారు. నవభారత్ పామాయిల్ యాజమాన్యం రైతుల సంక్షేమమే కాకుండా సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటుందని అన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో పామాయిల్ రైతులు తమ దృష్టికి తీసుకొచ్చిన అన్ని సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పి రామకృష్ణ( ఏబీఎన్) రైతులు చాత్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది మంగ, ప్రసాదు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం శ్రేయస్కరం - సర్పంచ్ సత్తిబాబు



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 16.**
నేటి సమాజంలో ప్రజల ఆరోగ్యంగా ఉండాలంటే సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన పంటలను తినాలని మండలంలోని వెంకటాయపాలెం గ్రామ సర్పంచ్ మేక సత్తిబాబు అన్నారు. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా వెంకటాయపాలెం గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. సమావేశంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నవధాన్యాల గురించి చక్కగా వివరించారు. నవధాన్యాల సాగు ,వాటి వినియోగం, ఆరోగ్యం వంటి విషయాలను రైతులు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు వీర మర్ల శ్రీనివాస్, అయినా చంద్రయ్య లను గ్రామ సర్పంచ్ సత్తిబాబు ఉపసర్పంచ్ వడ్లమూడి రాజేంద్రప్రసాద్ చేతులమీదుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతులు కాండ్రేగుల సూర్యారావు, మిద్దె చల్లారావు, గ్రామస్తులు, వి ఏ ఏ వీరమల్ల ఝాన్సీ, ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్, సిబ్బంది దుర్గాదేవి, లక్ష్మి, దుర్గ, నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

## రైతులకు వరి కోతల్లో ఇబ్బంది రాకుండా చూడాలి ఎంపిడిఓ




**అల్లవరం, పెన్ పవర్, ఏప్రిల్ 16:** స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో బుధవారం ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో వరి కోతలు ప్రారంభం అయినందున గ్రామాల్లో రైతులకు కూలీల కొరత లేకుండా ఫీల్డ్ అసిస్టెంట్ లు పనులు ప్రణాళిక చేయాలని ఎక్కడా రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ పి ఓ రాజా మణి, సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులు ధర్నా




**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, ఏప్రిల్ 16:** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి మునిసిపల్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనాల వెంకట్రావు మాట్లాడుతూ మున్సిపాలిటీ లో ఏళ్ళ తరబడి సేవలు అందించి మరణించిన, అనారోగ్యం పాలైన వారి స్థానం లో వారి బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలన్నారు. కాంటాక్ట్ కార్మికుల రిటైర్ మెంట్ వయస్సు 62 సంవత్సరాలు ఉండాలని డిమాండ్ చేశారు. క్లాప్ ఆటో కార్మికులకు జీతాల బకాయిలు చెల్లించాలన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు జిఓ నెంబర్ 36 ప్రకారం జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కార్మికులకు సరిపడ గా పనిముట్లు ఇవ్వాలన్నారు. పి ఎఫ్, ఈ ఎస్ ఐ బకాయిలు చెల్లించాల న్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొడమంచిలి బాబు, తాడికొండ జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** ఉపాధి హామీ చట్టం అమలులో కీలకంగా వ్యవహరిస్తున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు పెద్దాపురం ఎంపీడీవో కార్యాలయ ఏవో ఎం. సత్యనారాయణమూర్తికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం గుర్తించిన పనులను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, విద్యార్హతలు, అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ అవకాశాలు, అలాగే మండల స్థాయిలో బదిలీ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికీ ఎఫ్టిఇ అమలు చేస్తూ ప్రమాదవశాత్తూ మరణించిన వారికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు.

## బీసీ కార్పొరేషన్ లోన్ లకు ఇంటర్వ్యూలు



**వై రామవరం, పెన్ పవర్,ఏప్రిల్ 16** : మండలంలో బీసీ కార్పొరేషన్ లోన్ లకు సంబంధించి బుధవారం ఎంపీడీవో ఆఫీసులో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.

మండలంలో బీసీ కార్పొరేషన్ నుండి 9 లోన్ యూనిట్లు మంజూరయ్యాయని, ఆన్లైన్ లో 21 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీవో తెలిపారు. బుధవారం ఎంపీడీవో ఆఫీసులో వై. రామవరం స్టేట్ బ్యాంక్ బ్యాంక్ మేనేజర్,ఎంపీపీ కే.ఆనందరావు, జడ్పిటిసి కె వెంకటలక్ష్మి, వై రామవరం ఎంపీటీసీ కే సుబ్బలక్ష్మి, పి. ఎర్రగొండ సర్పంచ్ పి.రాజేశ్వరి, దేవరమడుగుల సర్పంచ్ ఎం నూకరాజు ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

బీసీ కార్పొరేషన్ లోన్లు మంజూరైన సంగతి అధికారులు గోప్యంగా ఉంచారని, మండలంలో ఉన్న పలువురు బీసీలు ఆరోపిస్తున్నారు.

## అందరి సమన్వయంతో అభివృద్ధి జరగాలి.

- జిల్లా ఐసిడిఎస్ పిడి, మండల ప్రత్యేక అధికారి శాంతకుమారి




**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 16:**జరిగే ప్రతి అభివృద్ధి పనులు అందరి సమన్వయంతో నాణ్యత ప్రామాణాలతో పారదర్శకంగా జరగాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, మండల ప్రత్యేక అధికారి బి.శాంత కుమారి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన జరగాల్సిన సర్వసభ్య సమావేశం సభ్యుల వాకౌట్ తో అర్ధాంతరంగా నిలిచిపోయింది. ఇందులో వైసిపి ప్రజా ప్రతినిధులకు ఫోటో కాల్ ప్రకారం సమాచారం లేకుండా పనులు జరుగుతున్నాయని, వైసిపి కేడర్ కు చెందిన ఎంపీపీతో సహా పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు సమావేశం నుంచి వాక్ అవుట్ చేశారు. దీంతో ఎంపీడీవో ఏ.రాజు మాట్లాడుతూ ఎంపీపీ, వైస్ ఎంపీపీలు అందుబాటులో లేనందున సమావేశాన్ని ముగించినట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవో ఏ.రాజు, తాహసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు సమక్షంలో అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులను జరుగుతున్న జరగబోయే అభివృద్ధిపై ఆరా తీశారు. అలాగే అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్, సిడిపిఓ ఏ.గజలక్ష్మి, హౌసింగ్ ఏఈ డి.శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ లావణ్య, పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సాయి కిషోర్, ఏపీఎం ధనరాజు, ఏపీఓ అరుణకుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగలక్ష్మి, అరుంధతి, తదితరులు పాల్గొన్నారు

## బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 16:**సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మునిసిపాలిటీ సౌజన్యంతో ఆర్టీసీ డిపో లో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికుల సౌకర్యార్థం సత్యసాయి సేవా సమితి చేస్తున్న జల సేవా కార్య క్రమం అందరికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ జనార్ధనరావు, డిపో మేనేజరు సత్యనారాయణ మూర్తి, చీఫ్ ఇన్స్ట్రక్టర్ సుధారాణి, మునిసిపాలిటీ డిప్యూటీ ఇంజినీర్ పవన్ కుమార్, తిరుమలశెట్టి శోభనాద్రి రావు, సవీన్ బాబా ప్రవా శ్రీనివాస్, జంధ్యాల నాగేశ్వరరావు, తోలేటి శ్రీనివాస్, పాదం సత్యనారాయణ, మల్లిఖా ర్జునరావు, రుద్ర సత్యసాయి, సతీష్, ఆకుల రాము, తిరు వెంగళం, రాజు, తిరుమల శెట్టి కొండలక్ష్మి, జంధ్యాల పద్మావతి, రాఘవ పాల్గొన్నారు.

## సిద్ధార్థలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 16:**మండల కేంద్రంలోని శ్రీ సిద్ధార్థ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు మాట్లాడుతూ ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులను తదుపరి తరగతికి ఆహ్వానించే కార్యక్రమంలో భాగంగా వారికి పట్టాల ప్రదానం చేసి ఆ విద్యార్థిని విద్యార్థులను సత్కరించడం జరిగిందన్నారు. ఈ విధంగా విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని చిన్ననాటి నుంచి పెంపొందింప చేయడానికి ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని పాఠశాల అధినేత ముల్లారావు పేర్కొన్నారు. అలాగే విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసి వారి భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేయాలని ఆకాంక్షిస్తూ, పట్టాలు పొందిన విద్యార్థులను డైరెక్టర్ ముల్లారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ, హైస్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 16:**గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. సుసంపన్నమైన గ్రామాభివృద్ధి కి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తామంతా పని చేస్తున్నా మని తెలిపారు. వారు ఇచ్చిన ప్రోత్సాహంతో నేడు గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలుగా నిలుస్తున్నాయని అన్నారు. బుధవారం తాడేపల్లిగూడెం మండలం, పెంటపాడు మండలాలకు చెందిన 98 మంది వ్యవసాయదారులకు రూ.38.01 లక్షల రూపాయల విలువైన వ్యవసాయ యాంత్రిక ఉపకరణాలైన పవర్ టిప్పర్స్, రోటోవేటర్స్, బ్యాటరీ, పవర్ స్ప్రేయర్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో రైతులు ధాన్యం తోలితే డబ్బులు అందుతాయో లేదన్న ఎదురుచూపులతో నమ్మకాన్ని కోల్పోయారని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రైతులకు స్వేచ్ఛను కల్పించి వారికి అందుబాటులో ఉండే విధంగా ఒక రూమ్ ఏర్పాటు చేసి రైతులకు, రైస్ మిల్లర్లకు వారధిగా నిలిచిన ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అన్నారు. రైతు అందుబాటులో ఉన్న రైస్ మిల్లుకు ధాన్యం తోలిన 24 గంటల నుండి 48 గంటల లోపు వారి ఖాతాల్లో డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకుంటున్న ఏకైక ప్రభుత్వం కూటమి అన్నారు. అలానే గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యంతో రైతుకు వ్యవసాయ పనిముట్లు లేక అవస్థలు పడ్డారని, నేడు ఆ పరిస్థితిని అధిగమించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామ ని తెలిపారు. కేవలం లిక్కర్ మీద ఆధారపడి ప్రజలను దండుకున్న వైసిపి ప్రభుత్వ పనితీరుకు ప్రజలే బుద్ధి చెప్పారన్నారు. తనకు ఇచ్చిన 62,500 ఓట్లను అభివృద్ధి రూపంలో తిరిగి ప్రజలకు అందించేందుకై తాను సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. తాను పదవిలోకి వచ్చే సమయానికి అలంపురం, ప్రత్తిపాడు,కృష్ణాయపాలెం, నవాబుపాలెం, నిడదవోలు గుంతల రోడ్లతో నరకం చూసిన ప్రజలు నేడు తారురోడ్లతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అదేవిధంగా వై.జంక్షన్ నుంచి తాడేపల్లిగూడెం వరకు కొత్త రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి ఏడు కోట్ల రూపాయల నిధులను కేటాయించారని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధం లో ప్రతి ఒక్క బాధ్యతగా వ్యవహరించి ప్రజలందరూ కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎన్.ఆర్.జి.ఎస్ నిధులను సద్వినియోగపరుచుకుని పరిశుభ్రమైన కాలువలను ముఖ్యమంత్రి కి బహుమతిగా అందించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు . వారికి ఆ స్వేచ్ఛను ఇచ్చిన నాడే ప్రభుత్వ నిధులకు న్యాయం జరుగుతుందని అన్నారు. అలంపురం గ్రామంలో జల్ జీవన్ మిషన్ పైపులైన్లు పాతవి కావడంతో మురుగునీరుతో కలిసిన నీటిని త్రాగుతున్న వైనం ఇక్కడ నెలకొన్నదన్న విషయాన్ని గ్రామపెద్దలు అందరూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వినతి పత్రాన్ని అందించడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో ప్రభుత్వం ద్వారా పైపులను మరమ్మత్తు చేసి మంచినీటి సదుపాయాన్ని అందుకోనున్నారని తెలిపారు. నాలుగు సాండ్ ఫిల్టర్ లను శుభ్రం చేయించామని, గ్రామంలో అన్నివైపులా మెటల్ రోడ్లను వేయించి దానిపై ఎన్ ఆర్ జి ఎస్ పథకంలో బి.టి వేసుకోవచ్చు అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ ,పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్లా బాబి, కసిరెడ్డి మధులత, రూరల్ మండలం అడపా ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, , కృష్ణ రాజు, భోగేశ్వర రావు, ప్రసాద్, మారుతి రవి, తాడిపూడి ప్రగతి, చెరుకూరి సోమశేఖర్, వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, సీతారత్నం, పలు గ్రామాల సర్పంచులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలువలో పడి వ్యక్తి గల్లంతు



**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 16:**మండలంలోని ర్యాలి గ్రామ శివారు బుల్లియ్య రేవులో కాలువ లో వ్యక్తి కాలజారి గల్లంతైన ఘటన వెలుగులోకి వచ్చింది . వివరాల్లోకి వెళితే బుల్లియ్య రేవు కు చెందిన విత్తనాల భాస్కరరావు (68 ) బుధవారం ఉదయం కాలువ స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి గల్లంతయాడని స్థానికులు తెలపగా , ఈ విషయం తెలుసుకున్న బంధువులు జాలర్లు కలిసి అమలాపురం కాలవ పొడవున గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం వరకు ఎటువంటి ఆచూకీ తెలియ లేదు.అయితే కాలువ ఒడ్డున చెప్పులు,కనకదుర్గ గుడి వద్ద అతని చేతి కర్ర ఉంది దీనిపై ఎటువంటి కేసు నమోదు కాలేదని సమాచారం.

## ప్రభుత్వ పాఠశాలల్లో స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్

యుటిఎఫ్ మండల అధ్యక్షుడు అద్దరి శ్రీనివాసరావు



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 16:**ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించుటకు స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు అద్దరి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని కండ్రికపేట ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు ఆవాస ప్రాంతము నందు పిల్లలను గుర్తించేందుకు డ్రైవ్ లో ఆయన పాల్గన్నారు. ఈ క్రమంలో 5 గురు బాలలను గుర్తించి ఒకటవ తరగతిలో పాఠశాలలో చేర్పించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయాలని, బడి బయట పిల్లలు అందరూ కూడా బడిలోనే ఉండాలని,ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణన్, విద్యార్థి మిత్రలపై అవగాహన కల్పించి తల్లిదండ్రులను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లి రాంబాబు, సిఆర్ఎంటి వెంకట జ్యోతి, అంగన్వాడి టీచర్స్ వరలక్ష్మి, మణి పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధుల హక్కులు కాలరాస్తున్నారు

**అధికార దుర్వినియోగం**

**అనర్హులకు సంక్షేమ పథకాలు.**

**మండల సమావేశాన్ని బహిష్కరించిన వైఎస్సార్‌సీపీ**

**ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తిన మండల ప్రజా పరిషత్**

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 16:**ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల హక్కులను ప్రభుత్వ అధికారులు, కూటమి నేతలు కాలరాస్తున్నారంటూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు, ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన బుధవారం మండల సమావేశం ప్రారంభమైంది. అయితే ఇటీవల కాలంలో కూటమి నేతల ప్రాద్భలంతో ప్రభుత్వ అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి, అధికార దుర్వినియోగాన్ని ప్రశ్నిస్తూ చెముడులంక, గుమ్మిలేరు, ఆలమూరు సర్పంచ్‌లు తమ్మన శ్రీనివాసు, గుణ్ణం రాంబాబు, నేలపూడి లావణ్య నేతృత్వంలో సర్పంచ్‌లు మండల సమావేశాన్ని బహిష్కరించారు, ఎంపీపీ లక్ష్మణరావు, జడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మితో పాటు ఎంపీటీసీలందరూ వైఎస్సార్‌సీపీ సర్పంచ్‌లకు మద్దతు పలికారు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలోకి వారందరూ విచ్చేసి ప్రభుత్వఅధికారుల వైఖరికి నిరసనగా ప్రజాస్వామ్యాన్ని కాపాడండి%–%ప్రజా ప్రతినిధులను గౌరవించండి అంటూ నినాదాలు చేశారు. ఎంపీపీ లక్ష్మణరావుకే తెలియకుండా మండల వ్యవస్థను అంతా ఎంపీడీఓ ఏ రాజు నడిపించడం అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అంటూ వ్యాఖ్యానించారు.

**వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు సమాచారం లేదు**

భారత రాజ్యాంగంలో 73,74 సవరణ ద్వారా కల్పించిన హక్కులను అధికారుల సహకారంతో కూటమి నేతలు హరిస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తున్నారని వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు తీవ్రంగా విమర్శించారు. ఇటీవల జరిగిన ఈబీసీ, కార్పోరేషన్ రుణాలు, గోకులం షెడ్లు మంజూరులో అర్హులైన లబ్ధిదారులను పక్కన పెట్టి అనర్హులకు, తమ అనుయాయులకు కట్టబెట్టారని ఆరోపించారు. అలాగే గ్రామాల్లో జరిగే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పంబంధించి ఏవిధమైన సమాచారం అందించకుండా ప్రభుత్వ అధికారులు పక్షపాత వైఖరిని అవలంభిస్తున్నారన్నారు. . అలాగే మండల స్థాయినుంచి గ్రామస్థాయి వరకూ అధికారులందరూ కూటమి నేతల కన్నుసన్నల్లోనే పనిచేస్తున్నారని, వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధులకు సముచితం స్థానం కల్పించకుండా అవమానిస్తున్నారు. గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలకు మంజూరు చేసిన నిధులను వారికి తెలియకుండా పక్కదారి పట్టించి దుర్వినియోగానికి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు, అధికారులు, అధికార పార్టీ నేతల ఆగడాలపై కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాల మేరకు నిరంతరం పోరాటం చేసి ప్రజలకు అండగా ఉంటామని వారు పేర్కొన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యుడు పాల్గొన్నారు.




## మండలంలో బాధ్యతలు స్వీకరించిన పంచాయతీల కార్యదర్శులు



**వైరామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 16:** మండలంలో వివిధ పంచాయతీలకు సంబంధించి ఇటీవల బదిలీపై వచ్చిన 11 మంది కార్యదర్శులు వివిధ పంచాయతీలలో జాయిన్ అవ్వడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.

మండలంలో చింతలపూడి పంచాయతీ కార్యదర్శి గా పి. లక్ష్మీ నాగసత్య, చామగడ్డ కార్యదర్శిగా ఎం కృష్ణ, ధారగడ్డ పంచాయతీ కార్యదర్శి గా మండపాక మణికంఠ, కోట కార్యదర్శిగా మంతెన రమేష్,

చవిటి దిబ్బల కార్యదర్శిగా నేలకోట ఉమా, పాతకోట కార్యదర్శిగా కే సంధ్య శ్రీ వీణా,వై రామవరం కార్యదర్శిగా కే. సతీష్, కే ఎర్రగొండ కార్యదర్శిగా బి. భాను సతీష్, పి. ఎర్రగొండ కార్యదర్శిగా పి.వెంకటరమణ, దాలిపాడు కార్యదర్శిగా జి.సీతారామకృష్ణ, కానివాడ కార్యదర్శిగా జి.సత్య వరప్రసాద్ బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. వీరందరికీ పంచాయితీలపై అవగాహన,పరిచయ కార్యక్రమం గురువారం ఉదయం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

## ఐదు బుధవారాల జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన పథకానికి పదివేల విరాళం




**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 16:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయం ఏకశిలా విగ్రహం, గర్భాలయం ప్రవేశ కలిగిన పురాతనమైన దేవాలయం ,శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం, బుధవారం వేకువ జామున ఆలయ సన్నిధిలో ఆలయ అర్చకులు ఖండవల్లి సీతారామచార్యులు విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఐదు బుధవారాల జగన్మోహిని స్వామిని దర్శించుకోవాలని భక్తులు స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నంద్యాల గ్రామానికి చెందిన ఎన్ నిరంజన్ కుమార్, హరిణి దంపతులు ఆలయంలో జరిగే అన్నదాన పథకానికి 10,116 రూ, విరాళం అందించారు. వీరిని వేద అర్చకులు వెంకట అవధాని వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారి ఏ శ్రీనివాస్, స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకంతో శేష వస్త్రంతో సత్కరించారు.

# జిల్లాలో 42 కిసాన్ డ్రోన్ యూనిట్స్ ఏర్పాటుకు చర్యలు





- జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఏప్రియల్ 16:** కిసాన్ డ్రోన్లతో గ్రామ స్థాయి వ్యవసాయ యంత్రాల బ్యాంకుల స్థాపన దిశగా ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డ్రోన్ వ్యవసాయ యంత్రాల బ్యాంకుల ఏర్పాటుపై వ్యవసాయ అధికారులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు చేపట్టడంలో భాగంగా డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించే దశలో డ్రోన్ యూనిట్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఇందుకోసం ఆసక్తి ఉన్న రైతు సంఘాల గ్రూపులను ఐదు మంది సభ్యులుగా బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. అందులో భాగంగా ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 42 గ్రూపులను గుర్తించి, 19 గ్రూపులకు చెందిన వారికి శిక్షణ నిమిత్తం పంపడం జరిగిందన్నారు. ఒకొక్క యూనిట్ ధర రూ.9,81,000 లలో తొలుత ఐదుగురు సభ్యులు గల యూనిట్ ధర ముందుగా చెల్లించాల్సి ఉంటుందని జేసి తెలిపారు. లబ్దిదారులు వాటాగా రూ.5 లక్షలు చెల్లించేందుకు ముందుకు వొచ్చే లబ్దిదార బృందాలకు బ్యాంకు ద్వారా మిగిలిన మొత్తం రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో యూనిట్స్ గ్రౌండింగ్ కోసం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ముందుకు రావడం జరిగిందని తెలిపారు. యూనిట్స్ గ్రౌండింగ్ అయిన తర్వాత రూ.7,84,000 మేర సబ్సిడి గ్రూప్ ఖాతాకు జమ చేయనున్నట్లు తెలిపారు.

జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు మాట్లాడుతూ యూనిట్స్ గ్రౌండింగ్ అయిన తర్వాత సబ్సిడీ మొత్తం ఫార్మర్ గ్రూప్ లోకి జమ చేయనున్నట్లు తెలిపారు. జిల్లో మేసర్స్ డ్రాగో డ్రోన్స్, విహంగ టెక్నాలజీ లు ఆధ్వర్యంలో యూనిట్స్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఇందు కోసం ఫార్మర్స్ గ్రూప్ లు రైతు సేవా కేంద్రంతో పరస్పర అవగాహన కలిగి ఉండాలన్నారు. యూనిట్స్ 15 రోజుల్లో గ్రౌండింగ్ చెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, ఎల్ డి ఎమ్ పి ఎస్ ప్రసాద్, డిఆర్డిఏ పిడి ఎన్ వి వి ఎస్ మూర్తి, అధికారులు బి సుజాత కుమారి, కె ఎస్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తి శిరం విశ్వనాధం మాస్టారు

ఉపాధ్యాయ ఎమ్మెల్సి బొర్రా గోపీమూర్తి.





**పెనుమంట్ర, పెన్ పవర్, ఏప్రిల్ 16:** విద్యార్థులకు 40 ఏండ్లు విద్యా బోధన సాగించడంతో పాటు యూటీఎఫ్ కార్యకర్తగా ఉద్యమ స్ఫూర్తి ని శిరం విశ్వనాధం మాస్టారు ముందుకు తీసుకుని వెళ్ళారని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి అన్నారు.

మంగళవారం రాత్రి మండలం లోని మార్టేరు శ్రీ వేణుగోపాల ఫంక్షన్ హాల్లో జరిగిన కాకిలేరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో సోషల్ అసిస్టెంట్ గా పనిచేసి, పదవీ విరమణ చేసిన విశ్వనాధం దంపతుల అభినందన సభలో ఆయన ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.ఉపాధ్యాయ పోస్టు తగ్గిపోయేలా ప్రభుత్వం, విద్యా శాఖ ద్వారా పాఠశాలలను మెర్జ్ చేస్తున్న విధానాన్ని అందరూ తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ సభకు పాఠశాల హెచ్. ఎం. బొడ్డు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా, ఇరగవరం ఎం. ఈ.ఓ కే. శ్రీనివాస రావు, పోడూరు ఎం.ఈ.ఓ. జి.వి.సూర్యనారాయణ, విశ్రాంత ఎం ఈ ఓ లు కృష్ణారావు, శ్రీరామ కృష్ణ, మార్టేరు ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు

యూటీఎఫ్ నాయకులు కే.రామభద్రం, ఎస్.ఎస్.వి. అవధాని,

కేతా వెంకటేశ్వర రావు, మానేపల్లి, ఎస్. పెద్దిరాజు, మానవతా ప్రతినిధులు కొత్త సత్యనారాయణ మూర్తి,కర్రి కృష్ణా రెడ్డి తదితరులు ప్రసంగించారు. తన వృత్తి జీవితంలో సహకరించిన అందరికీ శిరం మాస్టారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో భాగంగా విశ్వనాధం మాస్టారుని ముఖ్య అతిధి ఎమ్మెల్సీ గోపి మూర్తి, ఎం ఈ ఓ లు, ఉపాధ్యాయులు, మిత్రులు, బంధువులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ప్రముఖ కవి, రచయిత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యన్. కె. నాగేశ్వరరావు సభను నాలుగు గంటల పాటు జన రంజకంగా నిర్వహించడం విశేషం.

## ఉపాధి హామీ సిబ్బందితో కోఆర్డినేషన్ మీటింగ్



**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** మండల పరిషత్ ఆఫీసులో గురువారం ఎంపీపీ కే ఆనందరావు అధ్యక్షతన ఉపాధి హామీ సిబ్బందితో కో ఆర్డినేషన్ మీటింగ్ జరిగిందని ఎంపీడీవో కే. బాపన్న దొర తెలిపారు.

మండలంలోని ప్రతి పంచాయతీలకు సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లతో అవగాహన సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజల అందరికీ పని కల్పించాలని,100 రోజులు పని దినాలు ఉండాలని, కనీస వేతనం 300 రూపాయలు వచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి పనులు జరిగే ప్రతి పంచాయతీలో సర్పంచు లకు, ఎంపీటీసీలకు సమాచారం తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే ఆనంద్, జడ్పిటిసి వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, పి ఎర్రగొండ సర్పంచ్ రాజేశ్వరి, దేవరమడుగుల సర్పంచ్ నూకరాజు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ సేవలు అమోఘం. ఆశీర్వాదం



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 16.** మండలంలోని దొండపూడి గ్రామంలో ఉన్న హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. గోపాలపురం కొండవీటి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కె ఎస్ డి ఆశీర్వాదం ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు సభ్యులు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవని వాలంటరీ బ్లడ్ బ్యాంక్ వారిచే రక్త దాన శిబిరం నిర్వహించగా 50 మంది తమ రక్తాన్ని దానం చేశారు. అలాగే అకిరా నేత్ర వైద్యశాల వారిచే నేత్ర పరీక్షలు చేశారు. శ్రీకర ఆసుపత్రి వారిచే కార్డియాలజీ వైద్యులు పాల్గొన్నారు. ఆరా చర్మ వ్యాధుల వైద్యుల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు పోతిరెడ్డి నాగరాజు, నాని, పోతిరెడ్డి పెదబాబు తదితరులు సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్దతు ధర పొందండి... పిల్లలను బాగా చదివించండి

కలెక్టర్ నాగరాణి హితవు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 16 :**రైతు సేవా కేంద్రం ద్వారా రైతులు ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలి, పిల్లలను బాగా చదివించాలి జిల్లా కలెక్టర్ నాగరాణి హితవు పలికారు. బుధవా రం పెద్ద తాడేపల్లి రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనితీరు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సకాలంలో జరుగుచున్నవా, 24 గంటల వ్యవధిలో ఎకౌంట్లో డబ్బులు పడుతున్నాయా అని తెలుసుకున్నారు. గోనెసంచులు సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఎటువంటి ఇబ్బందులు లేవని అధికారులు సకాలంలో సహకరిస్తున్నారని చెప్పారు. ఇంత త్వరగా డబ్బులు ఎకౌంట్లో జమ కావడం ఇంతకుముందు ఎన్నడూ లేదని, డబ్బుల కోసం నెలలు తరబడి ఎదురుచూసిన పరిస్థితి అని, ఇప్పుడు మిల్లుకు వెళ్లిన రోజునే డబ్బులు పడటం జరుగుతుందని చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. సకాలంలో డబ్బులు పడితే ఆర్థిక భారం కూడా పడదని, లేకపోతే గతంలో డబ్బులు పడేలోపు వడ్డీకి తెచ్చుకునే పరిస్థితి ఉండేదని తెలిపారు. గంగాధర్ అనే రైతు ధాన్యం పట్టుబడి జరుగుచున్న కల్లం వద్దకు వెళ్లి కలెక్టర్ ధాన్యం పట్టుబడిన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు ఏ రకాలను సాగు చేశారు. ఎంత దిగుబడి వచ్చింది అడిగారు. ఎం టి యు 1121 వరిసాగు చేయటం జరిగిందని, ఎకరాకు 50 నుండి 52 బస్తాల వరకు దిగుబడి వచ్చిందని జిల్లా కలెక్టర్ కు రైతు గంగాధర్ తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు లేవని సంతృప్తి వ్యక్తం చేశారు. మీ పిల్లలు ఏమి చదువుతున్నారు. ఎక్కడ చదువుతున్నారు. అని రైతులను ఆరా తీయగా కొంతమంది రైతులు మా పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని, చాలా తక్కువ మంది రైతులు ప్రైవేట్ స్కూల్లో చదువుతున్నారని తెలుపగా, కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల్లో చదివించి ప్రభుత్వం నుండి వచ్చే అన్ని ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాల ని కలెక్టర్ నాగరాణి రైతులతో అన్నారు.

## అపరాల సాగుకు రైతులు ప్రాధాన్య త ఇవ్వాలి

**కాజులూరు,పెన్ పవర్, ఏప్రిల్ 16:** మండలంలోని రైతులు ఆపరాల సాగుకు ప్రాధాన్యత నివ్వాలని మండల వ్యవసాయ అధికారి వి అశోక్ అన్నారు. బుధవారం సలపాక విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ ఎస్ అనూషా ఆధ్వర్యంలో జరిగిన రైతుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో డెల్టాలో రైతులు తొలకరి దాల్వా పంటల అనంతరం మూడవ పంటగా పెసర మినుము వంటి అపరాలు సాగు చేసే వారిని గుర్తు చేశారు.పిల్లిపెసర, జనుము, జీలుగు వంటి పచ్చిరొట్ట ఎరువులు సాగు చేసేవారన్నారు. క్రమేపి పంటల సాగులో ఏర్పడ్డ కాల మార్పులు కారణంగా దాళ్వా సాగు ఆలస్యమై రైతులు అపరాల సాగుపై ప్రాధాన్యత తగ్గించారన్నారు. అయితే వారితో పాటు అదనపు ఆదాయాలను తెచ్చే అపరాల సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జనుము పిల్లి పెసర, మినుము తదితర అపరాల విత్తనాలను 50% రాయితీపై రైతులకు సరఫరా చేసేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. మూడవ పంటకు సంబంధించి అపరాల విత్తనాలు రైతు భరోసా కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని విఏఏ అనూష తెలియజేశారు. విత్తనాలు కావలసినవారు రైతు సేవ కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించాలని ఆమె సూచించారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం





ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్

**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 16 :**కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉంటామని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ మండల కన్వీనర్ అప్పలరాజు అధ్యక్షతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు. ఎమ్మెల్యే అనంత ఉదయభాస్కర్ మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త నాయకుడు సమిష్టి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు .పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసికట్టుగా పని చేద్దామన్నారు. గడిచిన ఐదేళ్లలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గం లో వార్డు మెంబర్ స్థాయి నుండి ఎంపీపీ ,జడ్పిటిసి ,ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు అందరూ కలిసికట్టుగా నిస్వార్థంగా పార్టీ గెలుపు కోసం అహర్నిశలు చేశారని కొనియాడారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా అధైర్య పడవద్దు అని కార్యకర్తల వెంటే మేమున్నామని వారు పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడం జరిగిందన్నారు. ఏక్కడ అవినీతి లేకుండా ప్రతి రూపాయి పేదవాడి ఖాతాలోని జమ చేయడం జరిగిందన్నారు. పార్టీ అధికారంలో లేకుండా ఉన్న ఎప్పుడు కార్యకర్తల వెంటే మేముంటామని ధైర్యం ఇచ్చారు.

నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం రైతు సంక్షేమం కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, వైయస్ జగన్ అందించిన సంక్షేమ పాలన నేడు రాష్ట్రంలో లేదని విమర్శించారు. రైతాంగ సమస్యల పరిష్కారం రైతు సంక్షేమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందన్నారు. ప్రతి నెల ఏదో ఒక పథకం పేరుతో వేయడం జరిగిందని పేదవాడు ఆర్థిక ఇబ్బందులు పడకుండా జగనన్న పాలన సాగిందన్నారు.నియోజకవర్గంలో నిరంతరం ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ధనలక్ష్మి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం బూటకపు మాటలకు ప్రజలు ఆగ్రహిస్తున్నారని, రానున్న రోజుల్లో కూటమికి గుణపాఠం తప్పదని ఆమె అన్నారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి జడ్పిటిసి బేబీ రత్నం వైస్ ఎంపీపీలు గంగాదేవి రామ తులసి, పార్టీ నాయకులు వై వెంకటేశ్వరరావు, సిద్ధార్థ దొర, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి ప్రకాష్ తదితరులు ప్రసంగించారు. అనంతరం గంగవరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా యెజ్జు వెంకటేశ్వరరావు ను పార్టీ నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తిరుపతి వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 16.** కలియుగ దైవంగా పిలువబడే శ్రీవెంకటేశ్వర స్వామి వారిని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు బుధవారం దర్శించుకున్నారు. అసెంబ్లీ ఎస్టిమేట్ కమిటీ సభ్యులు, చిత్తూరు, తిరుపతి, తిరుమల తిరుపతి దేవస్థానం లో జరిగే సమీక్ష సమావేశాలకు ఎమ్మెల్యే మద్దిపాటి హాజరయ్యారు. అనంతరం ఆయన తిరుపతిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గం, రాష్ట్రం అభివృద్ధి చెందాలని ప్రజలు ఎప్పుడు సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని మనసారా కోరుకున్నారు.

## గొల్లపాలెంలో ధనమ్మ తల్లి తీర్థ మహోత్సవం

- విద్యుత్ కాంతులతో భారీ ఏర్పాట్లు
- బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన రూరల్ సీఐ





**కాజులూరు,పెన్ పవర్, ఏప్రిల్ 16:** మండల పరిధిలోని గొల్లపాలెంలో ధనమ్మ తల్లి,కరప మండల పరిధిలోని కొంగోడు గ్రామాల సరిహద్దులు వెలసిన ధనమ్మ అమ్మవారికి తీర్థ ఉత్సవాల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు.రెండు నియోజకవర్గాల సరిహద్దులో ఉమ్మడి గ్రామ దేవత అయిన ధనమ్మ తల్లి అమ్మవారికి ప్రతి ఏటా జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతూ ఉంటాయి.రెండు గ్రామాల సరిహద్దులు వెలసిన అమ్మవారికి నాడు భక్తులు రెండు ఆలయాలను నిర్మించగా కాలక్రమేపి అది రెండు మండలాల సరిహద్దు నుంచి,రెండు నియోజకవర్గాల సరిహద్దుగా మారింది.రెండు గ్రామాల పెద్దలు ఐక్యతగా ఒకే రోజున ఇక్కడ అమ్మవారికి తీర్థ మహోత్సవాలు నిర్వహించడం విశేషం.రెండున్నర దశాబ్దాల క్రితం రెండు గ్రామాల సరిహద్దుల్లో శ్రీ ధనమహాలక్ష్మి అమ్మవారికి రెండు ఆలయాలు నెలకొల్పబడ్డాయి.నాటి నుంచి రెండు గ్రామాల ప్రజలు ధనమ్మ తల్లి అమ్మవారిని గ్రామ దేవతగా కొలుస్తూ పూజలు నిర్వహించడం జరుగుతుంది. కాకినాడ కోటిపల్లి ప్రధాన రహదారిలో వెళ్ళు ప్రతి వాహనం,ఈ ఆలయాల వద్ద ఆగి అమ్మవారిని దర్శించుకుని దక్షణం చెల్లించి వెళుతూ ఉంటారు.ప్రతి సంవత్సరం ఉగాది అనంతరం వచ్చే పౌర్ణమి తర్వాత గురువారం అమ్మవారికి తీర్థ మహోత్సవాలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తున్న ఆచారం. కాకినాడ,రామచంద్రపురం మండపేట,యానం,కోటిపల్లి అమలాపురం,పరిసర ప్రాంతాల నుంచి సుమారు 50 వేల మంది భక్తులు తీర్థ మహోత్సవాలకు వచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకుంటారు.దీనిలో భాగంగా అమ్మవారి ఆలయ ప్రాంగణమంతా పాక,పందెళ్ళు వేసి,మిరుమిట్లు కొలిపే విద్యుత్ దీపాలతో భారీకటౌట్లు అలంకరించనున్నారు.బుధవారం రాత్రి రెండు గ్రామాలలోనూ ధనమ్మ తల్లి జాతర నిర్వహింస్తున్న భక్తులు గురువారం వేకుమ జాము నుంచి ఆలయాల వద్ద తీర్థ మహోత్సవం జరుపుతారు.గొల్లపాలెం,కొంగోడు గ్రామాలలో జాతర మహోత్సవాల్లో భాగంగా అమ్మవారిని గ్రామములోని పలు వీధులలో ఊరేగిస్తారు. ఊరేగింపులో గరగ నృత్యాలు,కోయ సంబరాలు,గారడి, పలు సాంస్కృతిక కార్యక్రమాలలో తెల్లవారే వరకు గ్రామాలలో సందడి కొనసాగుతుంది. గురువారం వేకువజాము నుంచి భక్తుల తాకిడితో కరప మండలం గొర్రెపూడి నుంచి, కాజులూరు మండలం ఆర్యవటం వరకు రహదారి కిటకిటలాడుతుంది, అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహక కమిటీ సభ్యులు బుధవారం మీడియాకు తెలిపారు.తీర్థ మహోత్సవాల పోలీసు బందోబస్తు ఏర్పాట్లను కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.ఎస్ చైతన్య కృష్ణ పరిశీలించారు.ధనమ్మ తల్లి ఆలయాలు కాకినాడ కోటిపల్లి ప్రధాన రహదారిపై ఉండడంతో రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించినట్లు సీఐ తెలిపారు. వాహనాలను గొల్లపాలెం గ్రామపంచాయతీ వెనుక రహదారి నుంచి ఒంగోలు మీదగా వెంకటేశ్వర స్వామి ముఖద్వారం వరకు మళ్లిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.తీర్థ మహోత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కరప,గొల్ల పాలెం,కోరంగి,ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లతో పాటు కాకినాడ నుంచి 200 మంది పోలీసు బలగాలను ఈ తీర్థ మహోత్సవాలకు రప్పిస్తున్నట్లు సిఐ చైతన్య కృష్ణ తెలిపారు. ఆయనతోపాటు గొల్లపాలెం ఎస్ ఐ ఎం మోహన్ కుమార్, కరప ఎస్సై తోట సునీత,కోరంగి ఎస్సై సత్యనారాయణ రెడ్డి తదితరు లు ఏర్పాట్లను పరిశీలించిన వారిలో ఉన్నారు.

## పౌష్టికాహారంతో పరిపూర్ణ ఆరోగ్యం

- జిల్లా ఐసిడిఎస్ పిడి శాంత కుమారి




**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 16:** ఉత్తమ పౌష్టికాహారం తీసుకోవడంతో వివిధ వ్యాధుల నుండి రక్షణే కాకుండా పరిపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చునని ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శాంతకుమారి అన్నారు. ఆమె ఆదేశాల మేరకు స్థానిక ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలోబుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించి, ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 8 నుంచి 22 వరకు పోషణ్ పక్వాడా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గర్భస్థ శిశువు నుంచి బిడ్డ పుట్టిన వెయ్యి రోజుల కాలవ్యవధి వరకు సంరక్షణ,ఈ సమయంలో గర్భిణి, శిశువు ఆరోగ్యంగా ఉండడానికి తగిన పౌష్టికాహారం, వైద్యపరీక్షలు, ఐరన్, కాల్షియం, అయోడిన్ సాల్ట్, విటమిన్లు,ఆకు కూరలు, కాయగూరలు,పాలు, గుడ్లు, ఎడబ్ల్యూసిలో ఇస్తున్న 5 రకాల బాలసంజీవినీ కిట్లు తీసుకోవాలన్నారు. రోజూ తినే ఆహారంలో తప్పనిసరిగా చిరుధాన్యాలు చేర్చుకోవాలని తెలిపారు. ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముర్రుపాలు గురించి, 6 నెలలు పాటు తప్పకుండా తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అలాగే అంగన్వాడీలకు పలు సలహాలు సూచనలు ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.రాజు, సిడిపిఓ ఏ.గజలక్ష్మి, ఏపీవో అరుణకుమారి, ఏపిఎం ధనరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగలక్ష్మి, అరుంధతి, అంగన్వాడీలు, అధికసంఖ్యలో గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం




- ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్

**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 16:** ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో అమలు లో ప్రారంభోత్సవాల్లో ప్రజల చేత ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగితే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ బాబు అన్నారు. బుధవారం ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే మండల ప్రజా పరిషత్ సమావేశాలకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని, హాజరయ్యేలాగా అధికారులు చూడాలని సూచించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు మంజూరు అమలులో గ్రామ సర్పంచులకు ప్రాధాన్యత ఇవ్వాలని ,గ్రామ సర్పంచ్ తీర్మానాలు ,మండల పరిషత్తు తీర్మానాలు పూర్తిచేసి ఉపాధి పనులు మంజూరు చేయాలని ఆయన అన్నారు. మండల పరిషత్ సమావేశాలకు హాజరు కానీ ప్రభుత్వ శాఖల అధికారులపై జిల్లా కలెక్టర్ కు నోట్ పెట్టాలని ఎంపీడీవోను ఎమ్మెల్సీ ఆదేశించారు. గ్రామపంచాయతీ స్థాయిలో అభివృద్ధి మౌలిక సౌకర్యాలు సమస్యలపై ఈ సమావేశంలో చర్చించుకుని పరిష్కరించు పోవడానికి మండల పరిషత్ సమావేశాలు దోహదపడతాయన్నారు. మండల సమావేశానికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సమావేశం దృష్టికి ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు పలు సమస్యలను తీసుకొచ్చారు. విద్యా ఉపాధి హామీ వ్యవసాయం పశుసంవర్ధక గృహ నిర్మాణ, వెలుగు , ఐసిడిఎస్ శాఖలు వారి చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. ఉపాధి ఏపీవో ప్రకాష్ మాట్లాడుతూ మండలంలోని గ్రామ సభలు తీర్మానం పొందిన తర్వాతే ఉపాధి హామీ పనులను మంజూరి చేయడం పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు .మండలంలో ఆముదాల బంధ, దొరమామిడి, ఎండపల్లి గ్రామపంచాయతీ భవనాలు నిర్మాణానికి ప్రతిపాదన చేసామన్నారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో సర్పంచులకు తగిన గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జడ్పిటిసి బేబీ రత్నం, వైస్ ఎంపీపీ లు రామ తులసి, గంగాదేవి, కో ఆప్షన్ సభ్యుడు ప్రభాకర్ రావు, ఎంపీటీసీ సభ్యులు పండా ఆదినారాయణ, వెంకటలక్ష్మి కనకలక్ష్మి పద్మావతి,
తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో లక్ష్మణరావు. ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ లక్ష్మి, ఏవో విశ్వనాథ్, ఏపిఎం షణ్ముఖరావు, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాలు తనిఖీ..





**అడ్డతీగల, పెన్ పవర్,ఏప్రిల్ 16:** అడ్డతీగల మండల పరిధిలో గల వేటమామిడి జంక్షన్ వద్ద బుధవారం సాయంత్రం పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. నరసింహమూర్తి నేతృత్వంలో సాగిన ఈ తనిఖీలు సుమారు రెండు గంటలపాటు కొనసాగాయి.ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ వాహన పత్రాలను తమ దగ్గర ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని లేనియెడల అపరాధ రుసుము విధించడం జరుగుతుందని అలాగేఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం, అక్రమ గంజాయి, నాటు సారా రవాణాను అడ్డుకోవడమేనని సీఐ నరసింహమూర్తి స్పష్టం చేశారు. గంజాయి నాటు సారా వంటిఅక్రమ రవాణా పై కఠిన చర్యలు తప్పవు అని సిఐ తెలిపారు.

గంజాయి పంటను సాగు చేయడమో, రవాణా చేయడమో, విక్రయించడమో చేసిన వారికి చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి నాటు సారా పై సమాచారం తమకు తెలియజేయాలని తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.అలాగే నాటు సారా తయారీ, విక్రయానికి సంబంధించిన బట్టీలు నిర్వహించిన వారి మీదనూ కఠిన చర్యలు తీసుకుంటాం అని సీఐ నరసింహమూర్తి హెచ్చరించారు.

ఈ తనిఖీల్లో ఎస్ఐ బి.వినోద్ తో పాటు అడ్డతీగల పోలీస్ సిబ్బంది, రహదారి పై ప్రయాణిస్తున్న వాహనాలను తనిఖీ చేశారు.అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలనూ, వ్యక్తులనూ అదుపులోకి తీసుకొని వివరాలు సేకరించారు.సామాజిక హితం కోసం పోలీసుల కృషి ప్రస్తుతం గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగు, సారాయి తయారీ వంటి సమస్యలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, పోలీసు శాఖ ఈ మేరకు ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ చర్యలు ప్రజా రక్షణకు, సమాజ హితానికి దోహదపడతాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయించాలి- ఎంపీడీవో రాంబాబు



**కాజులూరు,పెన్ పవర్, ఏప్రిల్ 16:** మండల పరిధిలో ఉన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయించే బాధ్యత ఇంజనీరింగ్ అసిస్టెంట్లదే బాధ్యత అని ఎంపీడీవో జె. రాంబాబు తెలిపారు.ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయ భవనంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాస్ ,మండల పరిధిలో గల ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎంపీడీవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలతో వివిధ దశల్లో ఉన్న గృహాలు జూన్ నెలలో జరగనున్న గృహప్రవేశాలకు పూర్తిస్థాయిలో నిర్మాణం చేసేలా కృషి చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు.అలాగే గృహాలు నిర్మించుకునే ఎస్సీ ,బీసీ సామాజిక వర్గాలకు 50 వేల రూపాయలు, ఎస్టి సామాజిక వర్గానికి 75 వేల రూపాయలు అదనంగా ఇవ్వడంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి, త్వరిత గతిన గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. హౌసింగ్ ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల పరిధిలో నిర్మాణం కొనసాగుతున్న 86 గృహాలకుగాను లక్ష 71 వేల రూపాయలు ఆయా నిర్మాణ దారులు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు.448 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మండలానికి 181 గృహాలు టార్గెట్ కాగా 166 గృహాలు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు శలపాక,పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, బంధనపూడి ఇ.వీరబాబు,మంజూరు రవికుమార్,గొల్లపాలెం ప్రశాంత్,విమల, అయితపూడి స్వామి,దుగ్గుదూరు కిరణ్, కాజులూరు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో -చలివేంద్రం ప్రారంభం



**టి.నర్సాపురం, పెన్ పవర్, ఏప్రియల్ 16:** బొర్రంపాలెం గ్రామంలో మొదటి చలి వేంద్రాన్ని ప్రారంభించిన, కొన్ని రోజుల రెండవ చలి వేంద్రాన్ని స్వచ్ఛ సేవా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పెండ్యాల అభిషేక బాబు ఆర్థిక సహాయంతో ఈ రోజు ప్రారంభించడం జరిగింది.

ఈ చలి వేంద్రాన్ని తహశీల్దార్ సాయిబాబు గారు, ఎస్సై జయ బాబు గారు,స్థానిక పి హెచ్ సి డాక్టర్ ఆంజనేయులు గారు స్థానిక గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు గారు మరియు స్థానిక వి ఆర్ ఓ అడపా సుబ్బారావు చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి చలి వేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త గుండె పాండురంగ వేసవి తాపం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి స్వగ్రామానికి చెందిన పెండ్యాల అభిషేక బాబు స్వచ్ఛ సేవా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, అభిషేక బాబు ఈ గ్రామ ప్రజలకు వివిధ రూపాల్లో వారి అవసరాలు తీర్చే వారు ఐతే స్వచ్ఛ సేవా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జిల్లా వ్యాప్తంగా మరెన్నో సేవలను ఒక క్రమ పద్ధతిలో ప్రజలకు అందించటంలో భాగంగా శీతాకాలంలో వృద్ధులకు 600 ల రగ్గులు అందించడం జరిగిందని,ఇప్పుడు చలి వేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చే బృహత్తర కార్యక్రమం నిర్వహించారని,అనతి కాలంలోనే ఈ ట్రస్ట్ ప్రజా సేవలో ప్రజాదారణతో పాటు మంచి గుర్తింపును సాధించిందనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో రాజబోయిన రమేష్,బత్తుల రమేష్,కంభంపాటి జోగేశ్వరావు, పాలం మోషే, కొనకళ్ళ సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరా నిలిపివేత

**టీ నర్సాపురం పెన్ పవర్ ఏప్రిల్ 16 :** టీ నర్సాపురం సబ్ స్టేషన్ యందు వార్షిక మరమ్మత్తులు మరియు లైన్లో వెంబడి చెట్లు తొలగింపు లో భాగంగా గురువారం విద్యుత్తు సరఫరా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఈ ఈ ఆపరేషన్ డివిజన్ పీర్ మహమ్మద్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు టీ నర్సాపురం మొక్కినవారిగూడెం బండి వారి గూడెం తిరుమల దేవి పేట మధ్యాహ్నపు వారి గూడెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపోయినట్లు ఆయన తెలిపారు కావున ఆయా సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా సూచించారు

# ఓటర్లకు ఇబ్బంది లేకుండా చూడాలి - ఇ ఆర్ ఓ భాగ్యవతి

**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 16.** ఎన్నికల సంఘం నిబంధనలను ఓటర్లుకు ఇబ్బంది కలక్కుండా చూడాలని నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి భాగ్యవతి అన్నారు. గోపాలపురం తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తహసిల్దార్ కే అజయ్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భాగ్యవతి మాట్లాడారు. ప్రతి గ్రామంలో 1200 ఓట్లకు పైబడి పోలింగ్ కేంద్రం ఉంటే అక్కడ ఎక్కువగా ఉన్న ఓట్లను మరొక పోలింగ్ కేంద్రంలో సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. 800 ఓట్లు పైబడి ఉన్న పోలీస్ స్టేషన్లను గుర్తించి ఓటర్ లకు ఇబ్బంది కలగకుండా దగ్గర్లో ఉన్న మరొక పోలింగ్ కేంద్రానికి మార్చడం జరుగుతుందన్నారు. ఎక్కువమంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాన్ని రెండుగా విభజించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి ఈ ప్రక్రియ కొనసాగిస్తున్నామ న్నారు. పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్అధికారులను, అసిస్టెంట్లను నియమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు

